నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- పలాస

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన పలాస నియోజకవర్గ హబ్ పరిధిలో డాక్టర్ వి.కణితీస్, ప్రభుత్వ ఐటిఐల్లో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టు కోర్సును ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పైల జవహర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఆ పైన పాసైన విద్యార్హత కలిగి 18–35 ఏళ్లలోపు వయసున్న స్త్రీలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారని అన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు అందరూ తమ సర్టిఫికేట్స్, ఆధార్ జెరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరుకావాలని అన్నారు. వివరాల కోసం హబ్ కో–ఆర్డినేటర్ ఆర్.సోమేశ్వరరావు 6301046329 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

ధాన్యం ఓవులను కళ్లాలకు తరలిస్తున్న రైతులు

వాయు'గండం'

- జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లులు
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం
- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

దక్షిణ బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్ర వాయుగుండం ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం అర్ధరాత్రి తర్వాత తుపానుగా మరొచ్చని పేర్కొంది. దీని ప్రభావంతో శుక్ర, శనివారాల్లో జిల్లావ్యాప్తంగా వర్షాలు పడతాయని తెలిపింది. గురువారం వాతావరణలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఒక్కసారిగా ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్ముకున్నాయి. స్వల్పంగా గాలులు వీచాయి. అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిశాయి. మరోవైపు చలిగాలు తీవ్రత బాగా పెరిగింది. వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టరేట్‌లో అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

వాయుగుండ ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. కవిటి మండలంలో 0.5 మి.మీ, పలాసలో 0.25 మి.మీ వర్షపాతం నమోదయింది. వాయుగుండ ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయనే అంచనాల నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో ఫోన్ నంబరు 08942–240557 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరచుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

రైతులు ఉరుకులు పరుగులు

వాతావరణంలో మార్పులు కనిపించడంతో రైతులను కలవరానికి గురి చేసింది. పంటను కాపాడుకోవడానికి ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. జిల్లాలో చాలాచోట్ల వరి కోతలు పూర్తయ్యాయి. కొన్ని చోట్ల పంట కోసి కుప్పలుగా పోశారు. జిల్లాలో ముమ్మరంగా నూర్పులు జరగుతున్నాయి. వర్షాలు పడతాయన్న వార్తల నేపథ్యంలో పంటను కాపాడుకునే పనిలో అన్నదాతలు నిమగ్నమయ్యారు. పొలాల్లో ఎండబెట్టడం కోసం ఉంచిన ధాన్యాన్ని ఇళ్లకు తరలిస్తున్నారు. సరిగ్గా ఈ దశలో వర్షాలు పడతాయన్న వార్తలతో రైతుల్లో గుబులురేపుతోంది. ఈ దశలో ఏ మాత్రం వర్షం కురిసినా ధాన్యంతో పాటు చేలోని పంటకు నష్టం తప్పదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలని అధికారులు సలహాలు ఇస్తున్నా... వారికి ఈ ఏడాది టార్పలిన్లు సరఫరా చేయకపోవడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

వసతిగృహాల్లో మౌలిక వసతులపై దృష్టి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సమీక్షిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో సాంఘిక సంక్షేమ, బిసి, గిరిజన సంక్షేమ శాఖల పరిధిలోని వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మరమ్మతు పనులు చేపట్టేందుకు నివేదికలను అందజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పోస్టుమెట్రిక్, స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబార్స్‌మెంట్, భోజన ఖర్చులు, వసతిగృహాల్లో సమస్యలపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతిగృహాలకు ఎక్కడైనా వసతి సరిపోకపోతే తక్షణమే కొత్త భవనాలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అలాగే నాడు–నేడు పనుల్లో మంజూరైన నిధుల వివరాలను పరిశీలించారు. ఆ నిధులతో చేపట్టిన పనులు ఎంతమేరకు పూర్తి చేశారని ప్రశ్నించారు. మెనూ అమలు సక్రమంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరిపడినంత మేరకు నిర్ధేశించిన భోజనం సమకూర్చాలన్నారు. ఎక్కడైనా పిల్లలకు భోజనం అందడం లేదని ఫిర్యాదులు వస్తే క్షమించేదిలేదని హెచ్చరించారు. ఒక్కో విద్యార్థికి రూ.1600 మెనూ ఛార్జీలు చెల్లిస్తున్నామని, పెరిగిన ధరలకు అనుగుణంగా భోజనం సమకూర్చడం సాధ్యం కావడం లేదని పలువురు సంక్షేమాధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మూడు శాఖల పరిదిలో కమాటీ, కుక్క, వాచ్‌మెన్ 203 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు వివరించారు. ప్రయివేటు స్కూళ్లలో ఫీజులు చెల్లించలేదని పరీక్ష హాల్ టిక్కెట్లు జారీ చేయని యజమాన్యంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో స్కాలర్‌షిప్‌లు పొందేందుకు డిగ్రీ, పాలిటెక్నికల్, పిజి, ఇంజినీరింగ్ కళాశాలల్లో అర్హులైన 50,948 ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ విద్యార్థులు ఉన్నారని, వారిలో కొత్త వారు 13740, రెన్యూవల్స్ 37,208 ఉన్నట్లు వివరించారు. సమావేశంలో వెనుకబడి తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యుఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై నిర్లక్ష్యం వద్దు

ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధానంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. మండలంలోని చిగురువలస షళంత్రి, సింధువాడ పెద్దసవళాపురం గ్రామాల సచివాలయాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించారు. అనంతరం సరుబుజ్జిలి లోని రామాంజనేయ రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరును మండల వ్యవసాయ అధికారి బి.పద్మనాభంను జెసి ప్రశ్నించారు. రైస్ మిల్లు నుంచి బ్యాంకు గ్యారంటీలు ఇంకా పూర్తి కాలేదని ఆయన బదులిచ్చారు. రైస్‌మిల్లు యజమానులు బ్యాంకుల అధికారులతో ఫోన్ల ద్వారా మాట్లాడి తక్షణమే బ్యాంకు గ్యారంటీలు పూర్తి చేయాలని జెసి ఆదేశించారు. అనంతరం జెసి మాట్లాడు తూ ధాన్యం కొనుగోలు విధానంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ఎటువంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని అధికా రులను హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు రైతు సేవా కేంద్రాల విధివిధానాలు ధాన్యం మద్దతు ధరలతో పాటు పలు అంశాలను జెసి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజా కొనుగోలు చేసే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జెసి ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి బి.రాజగోపాలరావు, తహశీల్దార్ ఎల్.మధుసూదన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న ఎసిబి అధికారులు

అమ్మో.. అంత డబ్బే!

- భారీగా ఆస్తులు కూడబెట్టిన మాజీ డిప్యూటీ సిఎం పిఎ మురళి
- అధికారిక లెక్కల ప్రకారం రూ.మూడు కోట్లు
- కేజీన్నర బంగారం, 11 కేజీల వెండి స్వాధీనం
- అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్న అధికారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ పిఎ గొండు మురళి భారీగా ఆస్తులను కూడబెట్టినట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. జలుమూరు మండలం బుడితి సిహెచ్‌సిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా చేస్తున్న ఆయన భారీగా ఆస్తులను కూడబెట్టారన్న సమాచారంతో ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. ఎసిబి డిజిపి సూచనలతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అధికారులు ఏకకాలంలో ఆరు చోట్ల దాడులు చేశారు. ఆయన నివాసం, కార్యాలయం, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు గుర్తించారు. అధికారులు వెల్లడించిన వివరాలు ప్రకారం...

జలుమూరు మండలం బుడితి సిహెచ్‌సిలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పని చేస్తున్న గొండు మురళి వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వద్ద 2019 నుంచి 2022 వరకు వ్యక్తిగత కార్యదర్శిగా చేరారు. మంత్రి పిఎగా పనిచేస్తున్న రోజుల్లోనే ఆయనపై తీవ్ర అవినీతి ఆరోపణలు వచ్చాయి. అతని అక్రమ ఆస్తులపై పూర్తిస్థాయిలో వివరాలను సేకరించిన అధికారులు గురువారం జిల్లాలో నాలుగు చోట్ల, విశాఖలో రెండు చోట్ల దాడులు చేశారు. జిల్లాకు సంబంధించి కోటబొమ్మాళి మండలంలోని ఆయన సొంత గ్రామం దంతలోని ఆయన నివాసంతో పాటు అతని మామ నివాసం, బుడితి సిహెచ్‌సి, లింగన్నాయుడుపేటలోని ఆయన సోదరుడి నివాసంలో దాడులు చేశారు. వీటితో పాటు శ్రీకాకుళం నగరంలోని తన ఇంటితో పాటు విశాఖలోని గాజువాక ఇంటిలోనూ సోదాలు నిర్వహించారు.

అక్రమ ఆస్తుల చిట్టా

శ్రీకాకుళం, గాజువాక, కోటబొమ్మాళిల్లో చెరో ఒక ఇల్లు, దంత గ్రామంలో మూడు ఇళ్లు, మధురవాడలో ప్లాట్, శ్రీకాకుళం జిల్లాలో నాలుగు ఇళ్ల స్థలాలు, విశాఖలోని పెందుర్తిలో ఒక ఇంటి స్థలం, విజయనగరం జిల్లా భోగాపురంలో ఒక ఇల్లు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లాలో 15.47 ఎకరాల వ్యవసాయ భూమి, 6.05 ఎకరాల మెట్టు ఉన్నట్లు గుర్తించారు. ఇంటిలో 520 గ్రాములు, లాకర్‌లో 536 గ్రాముల బంగారం దొరికింది. దీంతో పాటు 11.36 కేజీల వెండి దొరికింది. బ్యాంకు ఖాతాలో రూ.43,223 రూపాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఒక మారుతి కారు, ఒక బుల్లెట్ మోటారు సైకిల్ ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువగా రూ.3 కోట్లుగా అధికారులు గుర్తించారు. అయితే మార్కెట్‌లో వీటన్నింటి విలువ రూ.50 కోట్లపైనే ఉండొచ్చనే అంచనాగా ఉంది. నిందితుడు మురళిపై క్రైమ్ నంబరు 169/2024 పేరుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు చెప్పారు. ఆంధ్రా రీజియన్ ఎసిబి జాయింట్ డైరెక్టర్ ఎం.రజని, శ్రీకాకుళం డిఎస్‌పి బివిఎస్ ఎస్ రమణమూర్తి పర్యవేక్షణలో సాగాయి.

మృతి చెందిన ఆవు

పులి దాడిలో ఆవు మృతి

పులి పాదముద్రలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం హనుమంతు నాయుడుపేట పంచాయతీ పెద్దకేశినాయుడుపేటలో భద్రాచలం శాంతమూర్తికి చెందిన ఆవు దూడను బుధవారం రాత్రి పులి దాడి చేసి చంపేసింది. బాధితుడు శాంతమూర్తి తెలిపిన వివరాల మేరకు తనకు ఉన్న ఐదు ఆవులను ఎప్పటిలాగే బుధవారం రాత్రి తన కొబ్బరి తోటలో కట్టారు. గురువారం ఉదయం తోటకు వెళ్లిన కుటుంబ సభ్యులకు మృతి చెందిన ఆవు దూడ కనిపించింది. రక్తపు మడుగులో ఉన్న ఆవు దూడ, మెడపైన ఘాట్లు, చుట్టు పక్కల గుర్తుతెలియని జంతువుల పాద ముద్రలు గుర్తించారు. అనుమానంతో స్థానిక పోలీసులకు, అటవీశాఖ అధికారులకు, పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న టెక్కలి అటవీ శాఖ రేంజర్ అధికారి జి.జగదీశ్వరరావు, నౌపడ ఎస్ఐ నారాయణస్వామి సిబ్బందితో కలిసి సంఘటనా పరిశీలించారు. ఘటనా స్థలంలో ఉన్న పాదముద్రలు పులి పాద ముద్రలతో పోలి ఉండడంతో మగ పులి అయ్యి ఉంటుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. సుమారు 14 ఇంచుల పొడవు కలిగిన పాద ముద్రలను గుర్తించి, అది వెళ్లే దిశను పరిశీలించి వివరాల నమోదు చేసుకున్నారు. వెంటనే సంతబొమ్మాళి తహశీల్దార్ ఆర్.రమేష్‌కుమార్‌కు సమాచారం అందించి చుట్టుపక్కల గ్రామాల్లో దండోరా వేయించాలని కోరారు. అలాగే చుట్టుపక్కల గ్రామస్తులు బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. రైతులు తమ పశువులను భద్రత కలిగిన ప్రదేశంలో కట్టుకోవాలని సూచించారు. ఏదైనా జంతువును గుర్తించినట్లయితే స్థానిక పోలీసులకు, అటవీశాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఎప్‌బిఒ జనప్రియ, ఎఫ్ఎస్ఒ నరేంద్ర, ఎబిఒ చల్లా శ్రీను, సంతబొమ్మాళి పశువైద్యాధికారి అప్పలసూరి, వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనిల్, ప్రభాస్ పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్న ఆరా

సంతబొమ్మాళి మండలంలో పులి సంచారం సమాచారంపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. పులి దాడిలో ఒక ఆవు మృతిపై అటవీశాఖ అధికారులతో మాట్లాడి ప్రజలను అప్రమత్తం చేశారు. పెద్ద పులి ఆనవాళ్లు గుర్తించామని, ఒడిశా రాష్ట్రం నుంచి పులి టెక్కలి వైపు వచ్చి ఉంటుందని అటవీశాఖ అధికారులు మంత్రికి వివరించారు. ప్రజలు నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో గ్రామాల్లో చాటింపు వేయించి, పోస్టర్లను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

నిద్రిస్తున్న డిఇఒ తిరుమల చైతన్య

బిసి హాస్టల్‌లో డిఇఒ బస

ప్రజాశక్తి- జి.సిగడాం

మండలంలోని జి.సిగడాం బాలురు వసతిగృహంలో డిఇఒ తిరుమల చైతన్య బుధవారం రాత్రి బస వేశారు. ముందుగా వసతిగృహాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారురు. విద్యార్థుల సౌకర్యాలు, విద్యా బోధనపై విద్యార్థుల అభిప్రాయం తెలుసుకున్నారు. విద్యార్థులకు వివిధ పరీక్షల్లో సాధించిన మార్కులపై ఆరా తీశారు. క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడం, ట్రిబుల్ ఐటిలో కూడా హాస్టల్ విద్యార్థులు సీట్లు పొందడంపై వార్డెన్‌ను అభినందించారు. అనంతరం రాత్రి పూట విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదనంతరం విద్యార్థులతో కలిసి నిద్రించారు. ఈయనతో పాటు వార్డెన్ లోలుగు నూకరాజు ఉన్నారు.

క్రీడలతో ఆరోగ్యకరమైన జీవితం

ఎస్‌పి మహేశ్వర రెడ్డి

మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

క్రీడల వల్ల మానసిక, శారీరిక ఆరోగ్యానికి దోహదమని ఎస్‌పి కె.వి.మహేశ్వరు రెడ్డి అన్నారు. మండలంలోని నైర ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన మూడో దశ అంతర కళాశాలల ఆటల పోటీల ముగింపులో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి వ్యవసాయ రంగంలో కొత్త ప్రయోగాలు తెచ్చి రైతుకు సులువైన పద్ధతిలో వ్యవసాయం చేసుకునేలా చూడాలన్నారు విద్యార్థులు ఒకరికి ఒకరు స్నేహబంధం కలిగి ఉండాలని సూచించారు విశ్వద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.కరుణాసాగర్ మాట్లాడుతూ నాలుగు రోజులు ఎంతో ఆహ్లాదకరంగా ఆటల పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో 16 సంస్థాగత కళాశాలలు, ఆరు అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. క్రికెట్ విజేతగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు గెలుపొందారు. ఫుట్‌బాల్ తిరుపతి విజేతగా వ్యవసాయ కళాశాల నిలిచిందన్నారు. వంద మీటర్ల పరుగు పందెంలో వ్యవసాయ కళాశాల నైర విద్యార్థి కె.సన్ని నిలిచాడు. 400 మీటర్ల రిలే పరుగు పందెంలో వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల విజేతగా నిలిచింది. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ ఎం.భరతలక్ష్మి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి పూలే కృషి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం అర్బన్ : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులు జ్యోతీరావు పూలే అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని పూలే పార్కు వద్ద ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల వారి హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. విద్య, సామాజిక సంస్కరణలకు ఆయన సాగించిన పోరాటాలు స్ఫూర్తి కావాలన్నారు. పార్కులోను, పార్కు పక్కలో ఉన్న సమస్యలను బిసి సంఘం నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖాధికారి అనురాధ పాల్గొన్నారు.

పెద్దపాడును అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

పెదపాడులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు

పెద్దపాడును గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే పెదపాడులో అభివృద్ధిని చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని పెదపాడులో గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పెదపాడులో ఎటువంటి అభివృద్ధి నోచుకోక దయనీయమైన పరిస్థితి నెలకొందన్నారు. కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. త్వరలోనే కాలువలు, తాగునీటి ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపడతామన్నారు. రానున్న ఏడాదిన్నరలో గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పివివిడి ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్, ఇతర మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అందరి సహకారంతో బాల్య వివాహాల నిర్మూలన

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. జిల్లా న్యాయ సదన్‌లో గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత జిల్లాగా మొదటి స్థానంలో నిలవాలన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను పాఠశాలల్లోను, గ్రామాల్లో స్వయంశక్తి సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహ ముక్త్ భారత్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పిల్లలు ఎదగడానికి, వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతిశ్రీ, బ్రేడ్స్ సంస్థ సింహాచలం, జిల్లా బాలల హక్కుల పరిరక్షణా వేదిక అధ్యక్షులు శ్రీలక్ష్మి, న్యాయవాది జి.ఇందిరాప్రసాద్, బాలల సంరక్షణ కమిటీ మెంబర్ ఎం.గన్నప్పడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సన్యాసినాయుడు

పరిశీలిస్తున్న పీడీ సుధాకరరావు

'ఉపాధి' నిధులతో గ్రామీణ రోడ్ల అనుసంధానం

డ్వామా పీడీ సుధాకరరావు

ప్రజాశక్తి- పోలాకి

గ్రామీణ ఉపాధి హామీ నిధులతో గ్రామీణ ప్రాంత రహదారులను అనుసంధానించే ప్రక్రియతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సిసి రహదారుల నిర్మాణాన్ని శరవేగంగా చేపడుతున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకరరావు అన్నారు. మండలంలోని గొల్లలవలసలో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెటీరియల్ కాంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని నాణ్యతతో పనులు నిర్వహించేలా చూడాలన్నారు. పూర్తయిన పనులు, పార్ట్ బిల్లులను ఎప్పటికప్పుడు మండల స్థాయిలో అప్‌లోడ్ చేసి సదరు సమాచారాన్ని జిల్లా కేంద్రానికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఇంకా ప్రారంభం కానీ మెటీరియల్ పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంపలాంలో గోకులం పనులు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో పిడివెంటర్ ఎపిఒ రమణ, ఇసి మునీంద్ర పాల్గొన్నారు.

నేడు పిజి కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ మహిళా కళాశాలలో పిజి కోర్సుల్లో మిగిలిన సీట్లకు భర్తీ చేయడానికి శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ సెట్ 2024 అర్హతతో సంబంధం లేకుండా డిగ్రీ ఉత్తీర్ణత ఆధారంగా ప్రవేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాలలోని ఎంఎస్‌సి జువాలజీలో 19, ఎంఎ తెలుగులో 29, ఎంఎస్‌సి కెమిస్ట్రీ 11 సీట్లు ఖాళీగా ఉన్నట్టు వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఎంఎస్‌సి కెమిస్ట్రీ విద్యార్థులు 8522818928, ఎంఎస్‌సి జువాలజీ 7075606760, ఎంఎ తెలుగు 9494135303 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ఎంఎస్ఐఎంఇ సర్వే

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై సర్వే శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా పరిశ్రమల శాఖ ఉపసంచాలకులు జె.ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 29 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటి వరకు ఈ సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సర్వే కోసం ఎంఎస్ఎంఇ సర్వే, సపోర్ట్ అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించినట్టు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఈ సర్వే నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సర్వే వల్ల వివిధ రకాల ప్రోత్సాహకాలు పొందేందుకు అన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అర్హత లభిస్తుందని, సర్వే కోసం జిల్లాలో ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు యాజమాన్యం సహకరించాలని కోరారు.

పలాస : పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నుంచి ఎంఎస్ ఎంఇ సర్వే నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.250 కోట్లు టర్నోవర్ కలిగి ఉన్న వ్యాపారులకు రాష్ట్ర సూక్ష్మ చిన్నతరహా, పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్నపాటి పాన్‌షాప్ దగ్గర నుంచి భారీ పరిశ్రమలు, వ్యాపారాలు సాగిస్తున్న ప్రతిఒక్కరిని సర్వే చేస్తామన్నారు. వ్యాపారులు ఆర్‌సిలు ఉన్నాయా? లేవా? వ్యాపారాలు నడుస్తున్నాయా? మూసివేసి ఉన్నాయా? వారి వ్యాపార లావాదేవీలు, అనుమతులు ఈ సర్వేల్లో ప్రతి సచివాలయం ఉద్యోగులు వ్యాపారుల వద్దకు వెళ్లి సర్వే చేస్తారని చెప్పారు. ఈ సర్వేలో వ్యవసాయ, హార్టికల్చర్, చేపల పెంపకందారులకు మినహాయింపు ఉంటుందన్నారు. ఈ సర్వే వల్ల వ్యాపార సామర్థ్యం పెరిగేందుకు చర్యలు చేపడతామన్నారు.

చివరి గింజా కొనుగోలు

బూర్జ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

బూర్జ : రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి ధాన్యం గింజ వరకు తామే కొనుగోలు చేస్తామని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ హామీఇచ్చారు. గురువారం మండలంలోని ఉప్పినివలసలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవాల్సిన అవసరం లేదన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని విక్రయించిన 48 గంటల్లోనే రైతు ఖాతాలోకి నేరుగా ఆ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణ, వ్యవసాయశాఖ జెడి త్రినాథస్వామి, కొత్తూరు ఎడి బి.రాజగోపాలరావు, మండల ఎఒ ఎం.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ వెంకటరమణ, సింగన్నపాలెం సర్పంచ్ తులగాపు సుజాత, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాంబాబు పాల్గొన్నారు.

ఆమదాలవలస: మండలంలోని టి.జొన్నవలసలో ధాన్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, ఎంపిటిసిలు అన్నెపు భాస్కరరావు, గొర్లె సూర్యం, సర్పంచ్ గొండు రమణ, కోరుకొండ వెంకటరమణ, గొంటి కృష్ణ, తహశీల్దార్ ఎస్.రాంబాబు, వ్యవసాయశాఖ ఎడి బగ్గు రజని, పిఎసిఎస్ సిఇఒ వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : మండలంలోని సింగుపురంలో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. సర్పంచ్ జి.ఆదిత్యనాయుడు, అగ్రికల్చర్ ఎడి బి.రజిని, శ్రీనివాసరావు, స్లీప్ సేవా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రమణమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోహనరావు

ముట్టడిని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- మందస

తగ్గించిన ఆవు పాల సేకరణ ధర పెంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 2న విశాఖపట్నంలోని విశాఖ డెయిరీ కేంద్ర కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, జిల్లా రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మట్ట ధర్మారావు అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ డెయిరీ యాజమాన్యం ఆవు పాలు సేకరణ ధర లీటర్‌కు రూ.3 నుంచి రూ.4 వరకు తగ్గించడం సరికాదన్నారు. పశువుల దాన, వైద్య ఖర్చులు నిత్యం విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. పెరిగిన ఖర్చుల నిష్పత్తిలో పాల సేకరణ ధర పెంచాలని డిమాండ్ చేశారు. అయినా యాజమాన్యం పట్టించుకోక పోవడంతో ముట్టడికి పిలుపునిచ్చామని అన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎం.గణపతి, గుర్నాథ్, భావన్న పాల్గొన్నారు.

రూ.99 లక్షల పనులపై విచారణ

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండల పరిషత్ నిధులు రూ.99 లక్షలతో నిబంధనలు పాటించకుండా పనులు చేయడంపై ఈనెల 20న 'రోడ్డు పనుల రూపంలో నిధుల స్వాహా' శీర్షికతో ప్రజాశక్తి ప్రతికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ సిఇఒ డి.సత్యనారాయణ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి మహిళా ప్రాంగణం వరకు ఒకే రోడ్డును రెండు పనులుగా విభజించి చేసిన పని, రామాజీగోపేటలో నిర్మించిన కల్వర్ట్ పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీటిపై పంచాయతీ రాజ్ జెఇ డి. సూర్యచంద్ర, ఎంపిడిఒ సీపాన హరిహరరావుల నుంచి వ్యక్తిగత వివరణ కోరారు. వీటన్నింటిపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు. రూ.99 లక్షలతో చేపట్టే నిర్మాణాలకు సంబంధించి మండల పరిషత్‌లో సభ్యులకు తెలియకుండా తప్పుడు తీర్మానాలు నిబంధనలకు విరుద్ధంగా చేశారని ఇటీవల సర్వసభ్య సమావేశంలో అత్యధిక మంది సభ్యులు ఎంపిపిని నిలదీశారు. దీనిపై జిల్లా అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డిసి శ్రీకాంత్ రెడ్డి

బెల్ట్‌షాపులు ఉండరాదు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నాలుగు మండలాల పరిధిలో అక్రమ మద్యం బెల్టుషాపులు ఉండరాదని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎక్సైజ్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ డిటెక్షన్, బైండోవర్ కేసులు, మద్యం షాపుల లైసెన్స్ ఫీజు చెల్లింపులను పరిశీలించారు. పాత నేరస్తులను తహశీల్దార్ వద్ద బైండోవర్ కేసులను నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. నాటు సారా విక్రయాలు జరిగే గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సూచించారు. సిబ్బందికి రికార్డుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు ఎక్సైజ్ సిఐ జి.సతీష్, సిబ్బంది తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేష్

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం నేరమని, అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్‌డిఒ జి.వెంకటేష్ హెచ్చరించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో సబ్ డిస్ట్రిక్ట్ మల్టీ లెవల్ అప్రోప్రియేట్ కమిటీ మెంబర్స్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల నిబంధనలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అదనపు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ సెంటర్‌కు వచ్చే గర్భిణుల పేరును విధిగా నమోదు చేయాలన్నారు. దీంతో పాటు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయానికి పంపించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యకళ, డిఇఎంఒ వెంకటేశ్వర్లు, డిపిఎంఒ వాన సురేష్, ఎపిఎన్‌జిఒ మండల అధ్యక్షులు బోనేల గోపాల్, డాక్టర్లు మల్లేశ్వరరావు, విజయకుమార్, దంతా భీమారావు, మంజుల, గాయత్రి, మౌనిక, శ్రుతి, న్యాయవాది ఉషారాణి పాల్గొన్నారు.

డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని పెనుబర్తి పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం డిఎల్‌పిఒ ఐ.వి.రమణ విచారణ జరిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పంచాయతీ ఆమోదం కాని, రికార్డుల్లో ఏ విధమైన సమాచారం లేకుండా సర్పంచ్ తమ్మినేని ధూళ్ళిరాణి రూ.1లక్ష డ్రా చేసి తన సొంతానికి వాడుకోవడం ద్వారా నిధులు దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వార్డు సభ్యులతో పాటు, ప్రస్తుత కార్యదర్శి జనార్దన్‌తో పాటు, అప్పటి కార్యదర్శి శ్రీనివాసరావును విచారించారు. అలాగే 2019 జూన్‌కు ముందు పంచాయతీలోని అల్లాజీపేటలో చేసిన జాతీయ ఉపాధిహామీ పథకంలో రహదారి నిర్మాణంపై విచారణ జరిపారు. అప్పట్లో బాడాన శేషగిరినాయుడు చేసిన రహదారి నిర్మాణం పనికి చివరి బిల్లును వెండర్‌కోడ్ పద్ధతి ద్వారా సర్పంచ్ భర్త మురళీకృష్ణ బ్యాంకుఖాతాకు జమచేయడంపై వచ్చిన ఫిర్యాదుపై కూడా విచారణ జరిపారు. పంచాయతీలో చేపట్టిన విచారణపై కలెక్టర్‌కు నివేదికను అందజేయనున్నట్లు డిఎల్‌పిఒ తెలిపారు. ఈ విచారణలో సర్పంచ్ గ్రుర్నాధరావు, ఈ విచారణలో ఇఒపిఆర్‌డి పి.సింహాచలం, ఫిర్యాదుదారులు కూన వెంకటసత్యనారాయణ, పి.ధర్మారావు, బాడాన హరికృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న డిఎల్‌పిఒ రమణ

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

ఎచ్చెర్ల : పూలే చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న వైస్ ఛాన్సలర్, అధ్యాపకులు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మహాత్మ జ్యోతిభా పూలే వర్ధంతి సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడుతూ మహిళా విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిభా పూలే జీవితం ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో వర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.అనురాధ, న్యాయవిద్యా విభాగం సమన్వయకర్త డా. వై.రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని పెద్దలక్ష్మీపురంలో సర్పంచ్, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్ తన నివాసంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బమ్మిడి కిరణ్‌కుమార్, లక్ష్మణరావు, వంజంగి రమేష్ పాల్గొన్నారు.

పాతపట్నం : మండలంలోని కాగువాడలో బాలికల గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూల చిత్రపటానికి ప్రిన్సిపాల్ గణపతి శ్రీరాములు, రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఉపాధ్యాయులు సిహెచ్.సునీత, ఎ.రాణి, ఎస్.నీలిమ, బి.నిర్మల, ఎం.యశోద, పి.శకుంతల, వి.దేవి, ఎం.సుజాత, ఎస్.మోహని పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

టెక్కలి రూరల్: స్థానిక ఆదిత్య కళ్యాణ మండపంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిపిలు అట్లా సరోజనమ్మ, నడూపూరి శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, కురామాన బాలకృష్ణ, బమ్మిడి తులసీరావు, అన్నిపి రామారావు, సర్లాన బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, పద్మజ, శాంతి మహాపాత్ర, ఇంటర్రాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ పి.తేజస్, సెక్రటరీ మోహన్‌ప్రియ, వైస్ ప్రెసిడెంట్ జిహారిక, జాయింట్ సెక్రటరీ డి.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్‌పిఎల్ జోత్స్న పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలురు మేనేజ్‌మెంట్ హాస్టల్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి దళిత, ఆదివాసీ సంఘాల జిల్లా నాయకులు బోకర నారాయణరావు, చల్లా రామారావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, జెవివి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, జర్జాన చంద్రవేఖరరావు, బోకర్ చిన్నారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కృష్ణమూర్తి రెడ్డి

కొత్తూరు : మండలంలోని కర్లెమ్మ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రమీల, విశ్రాంత ఎంఇఒ బొడ్డేపల్లి శ్రీనివాసరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి రామకృష్ణ, జమ్మయ్య మాస్టారు, పోలయ్య, నాయుడు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేటలోని జైభీమ్ సేన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు నగిరి మోహనరావు, నూతలపాటి బాబూరావు, జి.ప్రకాశరావు, బసవ శ్రీను, తులసయ్య పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

సావనీర్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కవిటి: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బల్లెడ రవి కోరారు. ఈ మేరకు ఎపిటిఎఫ్ 1938 20వ విద్యా వైజ్ఞానిక రాష్ట్రసభల్లో విడుదల చేసిన సావనీర్ ప్రభుత్వ విప్‌కు గురువారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎపిజిఎల్ఐకి సంబం ధించి రావాల్సిన మొత్తాలను సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిల నిధులు విడుదలకు సహక రించాలని కోరారు. దీనిపై ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమ ంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు బల్ల ధర్మారావు, గుడియా వంశి, ప్రతినిధులు శ్రీరామ్మూర్తి, బిసాయి, కొత్తపల్లి రంగారావు, శమల్ల రాజబాబు, మొర్రి గోపి, అనుపోజు హిమకుమార్, బెందాళం మన్మథరావు, ప్రకాష్, భార్గవ్, మురళి, రవి పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానిస్తున్న సభ్యులు

ఎస్ఐని కలిసిన ఆర్‌టిఐ సభ్యులు

కవిటి: ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రవివర్మను మండల ఆర్‌టిఐ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో సమాచార హక్కు చట్టం అమలు, ఆవశ్యకత వివరించారు. అలాగే మండలంలో సమాచార హక్కు చట్టం ప్రకడ్బందీగా అమలుకు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ఐకి శాలువాలువ కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌టిఐ మండల అధ్యక్షుడు కాళీ సాహు, ఉపాధ్యక్షుడు కోడ దేవరాజు, కార్యదర్శి విశ్వేశ్వరరావు, సభ్యులు విజయ్ పవన్ పాల్గొన్నారు.

బ్రాంజ్ మెడల్‌ను సాధించిన కీర్తన

కరాటేలో కీర్తన ప్రతిభ

పొందూరు: విశాఖపట్నంలో ఇటీవల జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మండలం రాపాకకు చెందిన ఎచ్చెర్ల కీర్తన తన ప్రతిభను కనబర్చింది. బాలికల డివిజన్ వైట్‌బెల్ట్ కేటగిరిలో కీర్తన బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. విద్యార్థిని కీర్తన స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగోతరగతి చదువుతుంది. ఈ సందర్భంగా విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

లావేరు : మండలంలోని తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఎన్ని జోగారావు తెలిపారు. అదపాక, బెజ్జిపురం, బుడుమూరు, కేశవరాయని పాళెం, కొత్తకోట, గుర్రాల పాళెం, తాళ్లవలస, మురపాక, పెదలింగల వలస గ్రామాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క కేంద్రంలో విఎఎ ఇన్‌ఛార్జిగా ఉంటూ టెక్నికల్ అసిస్టెంట్, డిఇ, హెల్పర్‌తో కూడిన సిబ్బంది ఉంటారన్నారు. ఐదు కేంద్రాలు లావేరు పిఎసిఎస్‌కు మరో నాలుగు కేంద్రాలను బెజ్జిపురం యూత్‌క్లబ్‌కు ఏజెన్సీలు ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో కేంద్రాలను ఎమ్మెల్యే చేతులమీదగా ప్రారంభిస్తారన్నారు.

జగన్‌ను కలిసిన రవికుమార్

జగన్‌ను కలిసిన 'చింతాడ'

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. నియోజకవర్గంలోని నాయ కులు, కార్యకర్తలను అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడి వారి పక్షాన నిలబడాలని జగన్ సూచించినట్లు రవికుమార్ తెలిపారు. జగన్‌ను కలిసిన వారిలో సరుబుజ్జిలి, పొందూరు జెడ్‌పిటిసిలు సురవరపు నాగేశ్వరరావు, లోలుగు కాంతా రావు, బూర్జ ఎంపిపి ప్రతినిధి కె.నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ ఖండాపు గోవిందరావు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి శాఖాగ్రంథాలయంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జి.కుమార్‌రాజు, కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రంథాలయ రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ అధికారి బిరూపవతితో మాట్లాడి పలు వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలన్నారు.

కృష్ణారావుకు ప్రశంసలు

కొత్తూరు : టిడిపి మన యాప్‌లో విస్తృతంగా ప్రచారం చేసిన టిడిపి నాయకులు ముగితి కృష్ణారావు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గురువారం ప్రశంసించి సన్మానించారు. కార్యక్రమంలో మాతల గాంధీ, చోడవరపు వెంకటరమణ, పాలవలస గోవిందరావు, ముగితి లక్ష్మణరావు పాల్గొన్నారు.

చేప పిల్లల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

ఎమ్మెల్యే కూన రవికుమార్

చెరువులో చేపపిల్లలు విడిచిపెడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- బూర్జ

చేప పిల్లల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని వైకుంఠపురం పంచాయతీ పరిధిలోని అల్లేపల్లి గూడ గిరిజన గ్రామ చెరువులో చేప పిల్లలను విడిచిపెట్టారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు వీలుగా ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువుల్లో చేప పిల్లలను పెంచేందుకు రాయితీతో చేప పిల్లలను అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆరు చెరువులకు సంబంధించి 32 వేల చేప పిల్లలను అందజేశారు. గిరిజనులు బాధ్యతగా చేప పిల్లలను పెంచి తద్వారా విక్రయించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఎడి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, సర్పంచ్ బి.సత్యం, మాజీ సర్పంచ్ ఎం. సత్యంతో పాటు మండల ఎఇ ఎం.శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాంబాబు నాయుడు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ తరగతులను రద్దు చేయాలి

ప్రజాశక్తి- నందిగాం

రెసిడెన్షియల్ తరగతలను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు, పిఆర్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు జె.బాబూరావు కోరారు. ఈ మేరకు మండల రిసోర్స్‌పర్సన్ కార్యాలయం వద్ద మృతుడి ఫొటో చేతబట్టి గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయనగరం జిల్లా గజపతినగరంలో నిర్వహిస్తున్న లీడర్ షిప్ ట్రైనింగ్ కేంద్రంలో పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం నేరడి జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిరిపురం శ్రీనివాసరావు గురువారం గుండెపోటు మృతి చెందారని అన్నారు. ఉపాధ్యాయుల మృతికి కారణమైన ఇలాంటి రెసిడెన్సియల్ శిక్షణా తరగతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే డివిజన్ స్థాయిలో నాన్ రెసిడెన్షియల్‌గా శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్, పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : పాఠశాల విద్యాశాఖ శిక్షణ కార్యక్రమాల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం తగదని ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. గురువారం మన్యం జిల్లాలో శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు వేధింపుల కారణంగా మృతి చెందారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేడాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు వరుసగా అనారోగ్యానికి గురై గుండెపోటుతో మరణించడం జరుగుతుందని, దీనిపై ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన శిక్షణ కార్యక్రమాలు రెసిడెన్షియల్ పద్ధతిలోనే కొనసాగించడం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చావలి శ్రీనివాస్, సంఘం నాయకులు బి.చంద్రశేఖర్, పి శ్రీరామ్మూర్తి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.సూర్యనారాయణ, సిహెచ్ త్రినాధరావు, కె.మురళీధర్, ఎవి శివరామకృష్ణ, పూజారి సూర్యనారాయణ, బివిఎస్ఎన్ మూర్తి, పూజారి ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

పరిశీలిస్తున్న పోలీసులు

ఆర్‌టిసి బస్సు ఢీకొని ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ఆమదాలవలస: పురపాలక సంఘంలోని 1వ వార్డు తిమ్మాపురం దగ్గరలోని సెయింట్ అన్స్ పాఠశాల మలుపు వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గురువారం ఉదయం వీరఘట్టం మండలంలోని గొట్ట గోపాలపురానికి చెందిన ఊయక చంద్రశేఖర్ (నాని), బచ్చల కురిమి నాయుడు ద్విచక్ర వాహనంపై శ్రీకాకుళంలో ట్రాక్టర్ మరమ్మతులు చేయించడానికి వెళ్తుండగా తిమ్మాపురం వద్ద శ్రీకాకుళం నుంచి పాలకొండ వైపు వెళ్తున్న ఫైవ్‌స్టాప్ ఆర్‌టిసి బస్సు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న ఊయక చంద్రశేఖర్ (30) పై నుంచి వెళ్లడంతో తల భాగం నుజ్జునుజ్జయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నడిపిన బచ్చల కూర్మినాయుడు తలకు హెల్మెట్ పెట్టుకోవడంతో తీవ్ర గాయాలై కింద పడిపోవడంతో స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. శ్రీకాకుళం పాలకొండ రహదారిపై ప్రమాదం జరగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ కె.వెంకటేష్ సిబ్బందితో అక్కడకు చేరుకొని వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ సంఘటనపై ఎస్ఐ కె.వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భయం భయం

శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్లే ఫైవ్‌స్టాప్ బస్సులతో రహదారిపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని, ఒక్కోసారి చిన్నచిన్న గాయాలతో బయటపడుతుండగా ఒక్కోసారి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. రహదారులు అధ్వానంగా ఉన్నప్పటికీ మితిమీరిన వేగంతో ఆర్‌టిసి డ్రైవర్లు బస్సులను నడుపుతుండడం వలనే తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు చెబుతున్నారు. అతి వేగంగా బస్సులను ఎందుకు నడుపుతున్నారని ఆర్‌టిసి డ్రైవర్, కండక్టర్‌లను ప్రశ్నిస్తే తమపై అధికారులు తమకు కొంత సమయం ఇచ్చి ఆ కాల వ్యవధిలో గమ్యస్థానానికి చేరుకోవాలని ఆదేశిస్తుండడంతో తాము వెళ్లే క్రమంలో ఒక్కోసారి ఇలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డ్రైవర్‌లు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ప్రజల ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయని పలువురు ఆర్‌టిసి డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మితిమీరిన వేగాన్ని తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని జాడుపూడి కాలనీ జాతీయ రహదారి వద్ద బుధవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో కంచిలికి చెందిన చింతపల్లి లింగరాజు అలియాస్ మణి (23) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచిలికి చెందిన మణి తన స్నేహితుడు రుషికేష్‌తో కలిసి ఇచ్ఛాపురం సినిమా చూసేందుకు రాత్రి 9 గంటలకు తన ద్విచక్ర వాహనంపై వెళ్లారు. సినిమా చూసిన అనంతరం తిరిగి వస్తుండగా... జాడుపూడి కాలనీ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి మధ్యలోని డివైడర్‌ను బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మణి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. బైక్ వెనుక వైపు కూర్చున్న రుషికేష్ గాయపడ్డాడు. రాత్రి సమయంలో తన స్నేహితుల సహాయంతో ఆస్పత్రిలో చేరారు. ఎస్ఐ పేరినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి తండ్రి త్రినాథ్ బిసి హాస్టల్‌లో కుక్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు మృతితో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పాతపట్నం: పట్టణంలోని స్టూడెంట్స్ కాలనీలో నివాస ముంటున్న ఆళ్ల శ్రీను (40) అప్పుల బాధ తాళలేక బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ లావణ్య కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

11 మందిపై బైండోవర్ కేసు

సోంపేట: నాటు సారా విక్రయం, తరలింపునకు సంబంధించి మందస మండలంలో 11 మందిపై బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.బేబి తెలిపారు. నిందితులను మందస తహశీల్దార్ వద్ద గురువారం హాజరుపరిచి కేసు నమోదు చేయించినట్లు వివరించారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వివరాలు సేకరిస్తున్న డిఎస్‌పి వెంకట అప్పారావు

కాశీబుగ్గలో దొంగల హల్‌చల్

- తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ
- 10 తులాల బంగారు నగలు
- రూ.1.50 లక్షల నగదు అపహరణ

పలాస : పలాస కాశీబుగ్గలో ఇటీవల కాలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ ఒంటరి మహిళలపై చైన్ స్నాచింగ్ చేస్తూ దుండగులు చోరీకి తెగబడుతున్నారు. కాశీబుగ్గ పోలీసుల కథనం మేరకు కాశీబుగ్గ అయ్యప్ప స్వామి ఆలయం వీధిలో పలాస విద్యుత్ లైన్‌మెన్ తలగాన ప్రభాకర్ ఇంటి తాళాలు పగలగొట్టి దుండగులు లోపలికి చొరబడ్డారు. బీరువా తాళాలు తెరిచి బీరువాలోని రూ.1.50 లక్షల నగదు, 10 తులాల బంగారం, మరో 10 తులాల వెండి ఆభరణాలు అపహరించారు. విద్యుత్ లైన్‌మేన్ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఇటీవల శిర్డీ, శని సంగిపూర్ పుణ్యక్షేత్రాలకు వెళ్లారు. ఇంటిని చూస్తుండమని తన బంధువులకు చెప్పి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లి చూసేసరికి ఇంటి వెనుక వైపు ఉన్న ఇంటి తలుపులకు వేసిన తాళాలను పగులగొట్టినట్లు గుర్తించి ఇంటి యజమాని ప్రభాకర్‌తో పాటు కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. శ్రీకాకుళం నుంచి క్లూస్ టీమ్ బృందాలను రప్పించి వేలిముద్రలతో పాటు వివరాలు సేకరిస్తున్నారు. కాశీబుగ్గ డిఎస్‌పి వెంకట అప్పారావు, సిఐ మోహనరావులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. లైన్‌మేన్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మోహనరావు తెలిపారు.

షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదం

రూ.3.50 కోట్ల నష్టం

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ కె.టి.రోడ్లో ఉన్న జాస్మిన్ షాపింగ్ మాల్‌లో గురువారం ఉదయం 7.30 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించింది. దుఖానంలోని బట్టలు అగ్నికి ఆహుత య్యాయి. ప్రమాదం సంభవించిన సమయంలో రూ.3.50 కోట్ల విలువైన వస్త్రాలు ఉన్నాయని మేనేజర్ రాజేష్ తెలిపారు. విజయనగరానికి చెందిన ఉప్పు మయూర్ అనే వ్యక్తి జాస్మిన్ షాపింగ్ మాల్ పేరుతో విజయనగరం, శ్రీకాకుళం, మందస, పలాసలో బ్రాంచీలు నిర్వహి స్తున్నారు. పలాసలో కెటిరోడ్డుకు అనుకొని ఈ షాపింగ్ మాల్ పెట్టగా మేనేజర్‌గా రాజేష్ వ్యవహరిస్తున్నారు. ఉదయం 7.30 గంటల తరువాత షాపులో నుంచి మంటలు, పొగలు రావడంతో సెక్యూరిటీ గార్డు మేనేజర్ రాజేష్‌కు ఫోన్ చేయగా రాజేష్ షాపుకు వచ్చి మంటలను గుర్తించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. అగ్నిమాపక అధికారి బి.సోమేశ్వరరావు తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. షట్టర్ లోపల నుంచి మంటలు, పొగ ఎక్కువుగా రావడంతో షట్టరు ఎత్తడానికి ముందుగా ఆయా ప్రాంతంలో మంటలను అదుపు చేసి అనంతరం షట్టర్ ఎత్తి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఒక్క అగ్నిమాపక శకటం కావడంతో మంటలు నిలువరించే పరిస్థితి లేదని గుర్తించిన అగ్నిమాపక అధికారి మందసలో ఉన్న మరో అగ్నిమాపక శకటాన్ని తెప్పించి మంటలను అదుపుచేశారు. ప్రమాద సమయంలో షాపులో రూ.3.50 కోట్ల సరుకు ఉందని, ఈ ప్రమాదంలో ఎంత వరకు నష్టం జరిగిందో ఇంకా అంచనా వేయాల్సి ఉందని మేనేజర్ రాజేష్ తెలిపారు. ఇదే విషయంపై కాశీబుగ్గ అగ్నిమాపక ఎస్ఐ సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలనే అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 లక్షలు నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నామని చెప్పారు.



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాహనాలు తనిఖీలు చేస్తున్న ఎస్ఐ చిరంజీవి

గంజాయి తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

గంజాయి అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని జె.ఆర్.పురం ఎస్ఐ చిరంజీవి అన్నారు. ఎస్‌పి కె.వి.మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పైడిభీమవరం చెక్‌పోస్ట్ వద్ద ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న వాహనాలను డాగ్‌స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి వినియోగం, సేవించడం, క్రయవిక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రసాయన పద్ధతులకు భిన్నంగా ప్రకృతి సేద్యం

జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వ్యవసాయ విధానాల్లో ప్రకృతి వ్యవసాయంపై విస్తృత స్థాయిలో రైతులకు అవగహన కల్పించి రసాయనిక పద్ధతులకు దూరం చేయాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి త్రినాథస్వామి సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై మూడోవిడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ప్రకృతి సాగుపై పూర్తి అవగహన కల్పించాల్సిన బాధ్యత క్షేత్ర కార్యకర్తలపై ఉందన్నారు. ఈ తరగతులను రైతు సాధికార సంస్థ రాష్ట్ర ప్రతినిధి శ్రీరామ్ కుమార్ హాజరై శిక్షణ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. జీవామృతాలు, విత్తన గుళికలు, కషాయాల తయారీ విధానంపై క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించారు. కీటకాలు, పురుగుల యాజమాన్య పద్ధతులపై అవగహన కల్పించారు. ఈ శిక్షణా తరగతుల్లో రేవతి, ధనుంజయరావులు పాల్గొని పలు అంశాలపై అవగహన కల్పించారు.

13 సాగునీటి సంఘాలకు ఎన్నికలు

ప్రజాశక్తి- లావేరు

మండలంలో 13 సాగునీటి సంఘాలకు డిసెంబర్ 8న ఎన్నికలు జరగనున్నట్లు తహశీల్దార్ ఎన్ని జోగారావు తెలిపారు. నామినేషన్, ఎన్నికల ఫలితాలు ఒకేరోజు జరుగుతుందన్నారు. మొత్తం 78 టిసిలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. మొత్తం ఓటర్లు 5405 మంది ఉండగా పురుష ఓటర్లు 4129, మహిళా ఓటర్లు 1276 మంది ఉన్నారన్నారు. ఎన్ని సాగునీటి సంఘాల్లో ఓటర్లుగా ఉన్నా వారు కోరుకున్న దగ్గర ఒక్క చోటే ఓటు వేసే అవకాశం ఉందన్నారు. ఆయకట్టుదారులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ఎన్నికల కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

మత్స్య ఉత్పత్తిదారుల సమాఖ్య ఏర్పాటు

ఇచ్ఛాపురం : మత్స్య సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యగా ఏర్పాటు చేయాలని సొసైటీ అధ్యక్షులు ఎ.కృష్ణచంద్ర బెహరా అన్నారు. స్థానిక కంద్రవీధిలో స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో మండల మత్స్యశాఖ అధికారి కె.రవికుమార్, రాష్ట్ర పరిశీలకులు చిట్టినాయుడు, ఫీల్డ్‌మాన్ డి.బాలాజీ, మత్స్యశాఖ సహాయకులు అబ్దుల్ ముబీన్, సాగర మిత్ర పి.వి.రమణ, రాజేంద్ర బెహరా పాల్గొన్నారు.

అసోసియేషన్ సభ్యులతో మాజీ మంత్రి త్రిపురాన

భవన నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా కేంద్రంలో తెలగ సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసేందుకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదుడు త్రిపురాన రాఘవదాస్ జ్ఞాపకార్థం రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు మాజీ మంత్రి త్రిపురాన వెంకటరత్నం తెలిపారు. గురువారం నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని సంఘం నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. తన తండ్రి జ్ఞాపకార్థం ఈ సాయాన్ని అందజేస్తున్నట్టు తెలిపారు. జిల్లా తెలగ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు గొంటు వెంకటరమణ, జనరల్ సెక్రటరీ నాయుడు, యర్నాగుల వెంకటరమణరావు, వూడి శ్యామ్, పిల్లల నీలాద్రి, అసోసియేషన్ ప్రతినిధులు తారకేశ్వరరావు, మాధవరావు, అమర్‌నాథ్, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

బాలిక చదువుకు ఎన్ఇఆర్ అండ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేటకు చెందిన బచ్చు రమణమ్మ సివిల్స్ కోచింగ్‌కు సంబంధించి ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఎన్ఇఆర్ స్కూల్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జర్నలిస్టు ఎస్.జోగినాయుడు రమణమ్మ భవిష్యత్ లక్ష్యాన్ని వివరించారు. ఎమ్మెల్యే ఈశ్వరరావు తక్షణమే స్పందించి నిరుపేద కుటుంబానికి చేయూత నివ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

ప్రజాశక్తి- పాతపట్నం

పేదలందరికీ అన్ని వసతులతో కూడిన పక్కా గృహాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత ఉండి ఇప్పటి వరకు ఇళ్లు లేని వారంతా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలించాలన్నారు. సమావేశంలో ఇఇ వి.నర్సింగరావు, ఎఇ సీతారామరాజు పాల్గొన్నారు.

ఆక్రమణలపై మహిళలు ఫిర్యాదు

స్థానికంగా చెరువులోని ఆక్రమణలను తొలగించి క్రీడాకారులకు, చిన్నారులకు, వృద్ధులకు, మహిళలకు అవసరమైన పార్కును నిర్మించాలని మహిళలు ఎమ్మెల్యేను కోరారు. అలాగే నర్సింగ నగర్‌లో రోడ్లు, డ్రెయినేజీని నిర్మించాలన్నారు. ఎమ్మెల్యే స్పందించి ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి పీడర్‌లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేపస్తున్నామని ఎఇ జి.సురేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కోటబొమ్మాళి, సీతన్నపేట, దుర్గంపేట, ఉప్పరిపేట, బంజీరుపేట ప్రజలు గమనించాలని కోరారు.

టెక్కలి రూరల్ : టౌన్ పీడర్ 1, 2 వార్షిక మరుత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెంబూరు రోడ్డు, సభ కలెక్టర్ ఆఫీస్, గ్యాస్ గౌడాం, ఎన్‌టిఆర్ కాలనీ, శ్రీనివాస్ నగర్, పాత బస్టాండ్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కవిటి: మండలంలోని రాజపురం సబ్‌స్టేషన్ పరిధిలోని భైరిపురం ఫీడర్, జగతి 11 కెవి ఫీడర్ పరిధిలో చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నెలవంక, సిలగాం, లండారుపుట్టుగ, జగతి పంచాయతీల పరిధిలో గల గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'రాష్ట్రీయ బాలస్వాస్థ'పై అవగాహన

ప్రజాశక్తి- పోలాకి

రాష్ట్రీయ బాలస్వాస్థ చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నామని పోలాకి పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్, ఆర్‌బిఎస్‌కె మేనేజర్ అప్పలనాయుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్ సంతోష్, ఎన్‌సిడిసిడి కో-ఆర్డినేటర్ అప్పారావు, ఎంఇఒ టి.లింగరాజు, ఆరోగ్య విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్, డాక్టర్లు సుమ, ప్రియలు రాష్ట్రీయ బాలస్వాస్థపై గురువారం అవగాహన కల్పించారు. పిల్లల ఎత్తు, బరువు, ఛాతి చుట్టు కొలత, తల చుట్టుకొలత, శ్వాస తీసుకోకముందు శ్వాస తీసుకున్న తర్వాత ఛాతీ విలువలు, ఇతర వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం నౌపడకు చెందిన కిడ్నీ బాధితులు కంబాల ముకుందారెడ్డి వైద్య ఖర్చులకు ఉద్దాన అభ్యుదయ సేవా సమితి రూ.పది వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మేరకు నౌపడలోని బాధితుని ఇంటికి గురువారం వెళ్లి ఆర్థికసాయాన్ని అందించారు. ఉద్దానం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు తామడ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ లక్ష్యమని అన్నారు. బాధితుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మండల మహేష్, మండల నీలయ్య, చింత మోహనరావు, తామాడ నాగేశ్వరావు, గొండి రవి, దండుపాటి పవన్‌కుమార్, చింత శ్రీను, కొంకి మోహిని, బి.ఊర్వశి పాల్గొన్నారు.

శరవేగంగా రహదారి మరమ్మతుల పనులు

ప్రజాశక్తి- లావేరు

నియోజకవర్గంలోని రణస్థలం నుంచి రాజాం వెళ్లే రహదారి మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆర్‌అండ్‌బి జెఇ ఆంజనేయ రాజు తెలిపారు. రణస్థలం నుంచి జి.సిగడాం వరకు కల్వర్టులు, ఇతర చోట్ల గుంతలు ఉండడంతో వాటి మరమ్మతులకు రూ. 10 లక్షలు నిధులతో పనులు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా బిటి రోడ్డు, సిమ్మెంట్ రోడ్డుకు మధ్యలో ఖాళీల వద్ద తారుతో రోడ్డు వేస్తున్నారు. రణస్థలం, సీతంవలస, కేశవరాయపురం గ్రామాల పరిధిలో గురువారం పనులు జరిగాయి. గుంతలు పూడ్చడంతో వాహనదారులు, పాదచారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సీతంవలస వద్ద చేపడుతున్న మరమ్మతుల పనులు

'పెట్రో కెమికల్స్' ఏర్పాటుకు స్థల పరిశీలన

పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలంలోని తీరప్రాంతంలో పెట్రోకెమికల్స్ పరిశ్రమ ఏర్పాటు అధికారులు గురువారం స్థలాన్ని పరిశీలించారు. హల్దియా పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యాన మండలంలో పెట్రోకెమికల్స్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. మూలపేట, ఈస్టుకోస్టు పవర్ ప్లాంట్, మేఘవరం తంపర భూములు పరిశీలించారు. రెవెన్యూ అధికారులు భూముల వివరాలను సంస్థలకు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ పర్యటనలో టెక్కలి ఆర్‌డిఒ కృష్ణమూర్తి, తహశీల్దార్ రమేష్‌కుమార్, ఎపిఐఐసి అధికారులు, రాష్ట్ర మారిటం బోర్డు అధికారులు ఉన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- పలాస

పలాస క్రీడా మైదానంలో గురువారం నిర్వహించి మండల స్థాయి గ్రిగ్స్ క్వాలిఫైయింగ్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.దాశరధి, కౌన్సిలర్ ప్రతినిధి జె. మల్లేశ్వర రావు, విద్యా కమిటీ చైర్మన్ కె.తాతయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పి. తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు, సిహెచ్. పద్మలోచన, వై.కె.హరినాథ్, ఎస్.రామారావు, టి. గణేష్, రాంజీ, డి.సంతోష్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

'చలో శ్రీకాకుళం' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్‌జిఒ హోంలో గురువారం సమితి కల్లేపల్లి రాంగోపాల్, తైక్వాండో శ్రీను, కంఠ వేణు విలేకర్లతో మాట్లాడారు. ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, రాజకీయ లబ్ధికోసం ఎస్‌సిలను వర్గీకరించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈతీరును నిరశిస్తూ నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ నుంచి పాతబస్టాండ్ మీదుగా డచ్ బంగ్లా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాయి వేణుగోపాల్, సాకేటి నాగరాజు, సింకు రమణ, దేబారిక రాజు, పెయ్యిల చంటి, అబ్బాస్, పంకు మురళీ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న రాంగోపాల్

ర్యాలీ విజయవంతం చేయాలి

లావేరు: ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గ ఎస్‌సి దళిత సంఘం నాయకులు నేతల అప్పారావు, కందివలస నాగరాజు కోరారు. దళిత సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వీరితో పాటు వి.రాంబాబు, ఎల్.సూర్యనారాయణ, రాంబాబు శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎఫ్‌పిఒలపై ప్రత్యేక దృష్టి

విప్‌ను సన్మానిస్తున్న సభ్యులు

కవిటి: ప్రభుత్వం ఎఫ్‌పిఒల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గురువారం ఆశోక్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విప్‌కు దుశ్శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఎఫ్‌పిఒ అధ్యక్షుడు బల్లెడ జయప్రకాష్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, చీడ పీడలతో కొబ్బరి రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని, ప్రభుత్వం కొబ్బరి రైతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు బొర్ర కీర్తిరావు, బాలక నరసింహమూర్తి, బి.రంగారావు, ఆర్,నారాయణరావు, గొండ్యాల రవి, రైతుమిత్ర సంతోష్ పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్య పరీక్షలు

కంచిలి: మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భవితా కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన వైద్య పరీక్షలు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాముల పర్యవేక్షణలో వైద్యులు వికలాంగుల కళ్లు, చెవి, ముక్కుకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎస్. శివరాం ప్రసాద్, చిట్టిబాబు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నిర్మల, ఫిజియోథెరపీ వైద్రాలు అమూల్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి అన్నారు. నియోజవర్గ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు. నాలుగు మండలాలు మున్సిపాలిటీ పరిధిలో పార్టీ క్యాడర్‌తో కలిసి ముందుకెళ్తానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచిన డంకూరు విద్యార్థులకు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సరోజిని ఆధ్వర్యాన గురువారం అభినందన సభ నిర్వహించారు. ఇటీవల పాలనాడు జిల్లా కారంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా రాష్ట్రస్థాయి బాలికల ఖోఖో పోటీల్లో జిల్లా రజిత పథకం సాగించారు. జిల్లా జట్టు తరుపున డి.మీన, బి.ధనలక్ష్మి. బి.కార్తీక్, బి.జస్వంత్ ప్రతిభకనబరిచారు.

మాట్లాడుతున్న రవికుమార్

ఎఫ్‌పిఒలతో ఆర్థిక పరిపుష్టి

ప్రజాశక్తి- కవిటి

రైతు సహకార సంఘాల ద్వారా (ఎఫ్‌పిఒ) సభ్యులకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని రాష్ట్ర పరిశీలకుడు చిట్టినాయుడు అన్నారు. కవిటి బెహరా వీధిలో జగన్నాథ మత్స్యకార సహకార సంఘం ఏర్పాటు చేసి వారికి ఎఫ్‌పిఒలపై గురువారం అవగాహన కల్పించారు. ఎఫ్‌డిఒ రవికుమార్ సహకార సంఘాల ద్వారా కలిగే లాభాలపై సభ్యులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో విఎఫ్‌ఎలు, సాగర మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

పశుగణన సర్వే పరిశీలన

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కర్లెమ్మ, మెట్టూరు, పారాపురం గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటా పశుగణన సర్వేను పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ పరిశీలించారు. ఈ మేరకు సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. 16 రకాల జంతువులు సర్వేలో నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈయనతో పాటు ఎడిజి నారాయణరావు, వైద్యులు టి.హరికృష్ణ, ఎన్యుమరేటర్లు ఎం.భవాని, ఎం.సౌమ్య ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి- పాతపట్నం

మండలంలోని సీతారామపల్లికి చెందిన నీలాపు చందు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి చేతిని కోల్పోయాడు. విషయం తెలుసుకున్న తామరకు చెందిన టిడిపి నాయకులు జావ్వాది ఈశ్వరరావులు రూ.46 వేలు నగదును వసూలు చేశారు. నగదును ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తన క్యాంప్ కార్యాలయంలో బాలుడు తల్లికి గురువారం అందజేశారు. ఎమ్మెల్యే చందు చదువుకు తనవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

90 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని చెల్లాయివలస పంచాయతీ పరిధిలోని అంబీరుపేట లో రాగోలు జెమ్స్ ఆధ్వర్యాన గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోర శ్రీను, వెంకటరవు, ఎస్.రామన్న, పూడి కూర్మారావు, గిరిధర్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురంలో రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ వికాస్ బ్యాంకు సంతబొమ్మాళి శాఖ బ్యాంకు అధికారులు సమక్షంలో బీమా చెక్కు రూ.2 లక్షలను మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో చింతల ధర్మారావు, వెలుగు విఒఎలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి- పాతపట్నం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బి.లావణ్య అన్నారు. మండలంలోని అంతరాబలో ఆన్‌లైన్ సైబర్ మోసాలు, మత్తు పదార్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి, పొగా, గుట్కా, ఖైనీ వాడకం వల్ల ప్రాణాంతకమైన వ్యాధుల వస్తాయని వివరించారు. ఆన్‌లైన్‌లో వచ్చిన లింక్‌లను క్లిక్ చేయరాదన్నారు.